క్లుప్తంగా

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి



విద్యుత్ బిల్లులను వసూలు చేస్తున్న ఏఈ, సిబ్బంది

బుచ్చినాయుడుకండ్రిగ: ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా విద్యుత్ బిల్లులను చెల్లించాలని ట్రాన్స్‌కో ఏఈ చలపతి తెలిపారు. ఆయన మంగళవారం బుచ్చినాయుడుకండ్రిగలో విద్యుత్ బిల్లులు చెల్లించని దుకాణదారుల వద్ద సిబ్బందితో కలసి బిల్లుల నగదు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా విద్యుత్ వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించాలని తెలిపారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించకపోతే సర్‌చార్జీతో పాటు అపరాధ రుసుంతో చెల్లించాల్సి ఉంటుందన్నారు. లైన్ ఇన్‌స్పెక్టర్ చెంగల్‌రాయులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో పాట్నా హైకోర్టు జడ్జి



ఆలయం వద్ద జస్టిస్ అలోక్‌కుమార్ సిన్హా

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామివారిని మంగళవారం పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలోక్‌కుమార్ సిన్హా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయాధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి, స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆడ శిశువు తల్లి కోసం దర్యాప్తు ముమ్మరం



ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న సత్యవేడు సీఐ మురళీనాయుడు, ఫోరెన్సిక్ అధికారులు

వరదయ్యపాళెం: మండల కేంద్రంలో శిశువును వదిలి వెళ్లిన తల్లి ఆచూకీ కోసం పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. సత్యవేడు సీఐ మురళీనాయుడు దర్యాప్తు అధికారిగా కేసు నమోదు చేసి, విచారణ ప్రారంభించారు. వరదయ్యపాళెంలోని ఓ ఫ్యాన్సీ దుకాణం వద్ద ప్రసవం జరిగిన ప్రాంతంలో ఫోరెన్సిక్ అధికారులతో మంగళవారం రక్త నమూనాలను సేకరించారు. అయితే ఇప్పటికే సీఆర్‌సీకండ్రిగకు చెందిన మతిస్థిమితం లేని మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. అయితే ఆ మహిళ ఆ సంఘటనకు తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పినట్లు సమాచారం. ఈ సందర్భంగా సీఐ మురళీనాయుడు మాట్లాడుతూ విచారణ జరుపుతున్నామని తెలిపారు.

విశ్రాంత ఎస్‌ఐకి సన్మానం

బుచ్చినాయుడుకండ్రిగ: ఉద్యోగ విరమణ చేసిన ఎస్‌ఐ విశ్వనాథనాయుడిని మంగళవారం సిబ్బంది స్థానిక పోలీసుస్టేషన్‌లో ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. సిబ్బంది మాట్లాడుతూ ఎస్‌ఐ విశ్వనాథనాయుడు వద్ద పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుళ్లు బాలగురవయ్య, ప్రభాకర్, సురేష్‌బాబు పాల్గొన్నారు.

పాత స్థలంలోనే కొత్త బస్టాండ్



ఉత్తమ మెకానిక్‌ను సత్కరిస్తున్న ఈడీ చెంగల్‌రెడ్డి

తిరుపతి అర్బన్ : మల్టీ మోడల్ బస్టాండ్‌ను మరోచోట నిర్మిస్తారనే ప్రచారంలో వాస్తవం లేదని, ప్రస్తుత పాత స్థలంలోనే కొత్త బస్టాండ్ ఏర్పాటవుతుందని ఆర్టీసీ ఈడీ చెంగల్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సెంట్రల్ బస్టాండ్‌లో మెకానిక్‌లతో సమీక్షించారు. బస్సుల కండిషన్ కేవలం మెకానిక్‌లు, డ్రైవర్ల చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. తిరుపతిలో ప్రతిరోజూ బ్రహ్మోత్సవం జరిగినట్టుగానే పనిచేయాల్సి ఉంటుందన్నారు. స్త్రీశక్తి పథకం కింద నడుపుతున్న సర్వీసుల్లో లోటుపాట్లను సరిచేసుకోవాలని సూచించారు. ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులకు అధికారులు తప్పనిసరిగా స్పందించాలని ఆదేశించారు. బస్టాండ్‌లో ఎమ్మార్పీ ధరలకే వస్తువులను విక్రయించాలని స్పష్టం చేశారు. లేకుంటే చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలోనే కొత్త బస్టాండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు వివరించారు. అనంతరం ఉత్తమంగా సేవలందిస్తున్న మెకానిక్‌ను సత్కరించారు. డీపీటీఓ జగదీష్, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ విశ్వనాధం, డిప్యూటీ చీఫ్ మెకానిక్ ఇంజినీర్ బాలాజీ, తిరుపతి డీఎం సురేంద్రబాబు పాల్గొన్నారు.

పాహిమాం.. దుర్గమ్మతల్లీ

శ్రీకాళహస్తి: పాహిమాం.. దుర్గమ్మతల్లీ అంటూ భక్తులు అమ్మవారి ఆలయాలకు పోటెత్తారు. దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పలు ఆలయాల్లో అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం కల్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జ్ఞానప్రసూనాంబ అమ్మవారి ఉత్సవమూర్తి మహిషాసురమర్దిని అలంకారంలో కటాక్షించారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, ఆలయంలోని రంగుల గోపురం వరకు ఊరేగించారు. ఇదే ఆలయంలోని కనకదుర్గమ్మ మహా దుర్గాదేవిగా భక్తులకు దర్శనం కల్పించారు. బజారువీధిలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారు ఇంద్రాణి అమ్మవారిగా, ఏడుగంగల అమ్మవారు సిద్ధదాత్రిదేవిగా, బంగారమ్మ, పానగల్ గంగమ్మ, ముత్యాలమ్మ ప్రత్యేక అలంకారంలో, భాస్కరపేట చాముండేశ్వరి, తెట్టు ప్రాంతంలోని నల్లగంగమ్మ, పొన్నాలమ్మ, బీపీ అగ్రహారం చిన్నగంగమ్మ, పెద్ద గంగమ్మ, భాస్కరపేట చాముండేశ్వరి అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. వేదాం దక్షిణ కాళికా దేవిగా, బహదూరుపేట కరుమారియమ్మ భ్రమరాంబికగా దర్శనమిచ్చారు. విశ్వబ్రాహ్మణవీధిలోని గంగమ్మ, పలు ఆలయాల అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

దుర్గాదేవిగా సర్వమంగళాదేవి

సత్యవేడు: శరన్నవరాత్రుల సందర్భంగా మంగళవారం సర్వమంగళాదేవి దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం సర్వమంగళాదేవికి నిమ్మకాయలతో దుర్గాదేవిగా అలంకరించారు. భక్తులకు సాయంత్రం అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ పూజారులు భక్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వీణాపాణిగా అవనాక్షమ్మ

నారాయణవనం: శరన్నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం సాయంత్రం సముదాయంలోని టీటీడీ అనుబంధ అవనాక్షమ్మ ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు ఊంజల్‌సేవలో దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి సర్కారు అభిషేకం చేసి, దూపదీప నైవేద్యాలను సమర్పించారు. ఆలయాధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్ ఉత్సవాలను పర్యవేక్షించారు. మండలంలోని పర్యాటక కేంద్రమైన కై లాసనాథకోనలోని కామాక్షాంబిక సమేత కైలాసనాథస్వామి ఆలయంలో అమ్మవారు చందన అలంకరణలో, తిరువట్యంలో మూలస్థాన ఎల్లమ్మ కనకదుర్గగా, స్థానిక ధర్మరాజుల స్వామి ఆలయంలో అమ్మవారు మహిషాశురమర్దినిగా సాయంత్రం ఊంజల్‌సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాలను దర్శించుకున్న భక్తులకు అన్నప్రసాదాలను నిర్వాహకులు, ఉభయదారులు అందజేశారు.

దుర్గాదేవిగా ఆనందవల్లి

ఏర్పేడు: మండలంలోని గుడిమల్లం పరశురామేశ్వరాలయంలో శ్రీ ఆనందవల్లి అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈఓ రామచంద్రారెడ్డి, మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు ఆధ్వర్యంలో ఉభయకర్తలు విశేష పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ఉభయకర్తలకు ఆలయ మర్యాదలతో స్వామి, అమ్మవార్ల దర్శనం చేయించి, వేద పండితులచే ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే మండలంలోని చిందేపల్లిలోని పార్వతీ సమేత సిద్ధేశ్వరాలయంలో ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక హోమ పూజలు చేశారు. అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం కుంకుమార్చన, లలిత సహస్ర పారాయణ కార్యక్రమాలు జరిగాయి. రాత్రి ఆలయ ఆవరణంలో భక్తులు కోలాట నృత్యాలు చేశారు. ఏర్పేడులోని ఎల్లమ్మ ఆలయంలో విశేష పూజలు చేశారు. అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని కందాడలో ఉన్న కామాక్షి దేవి సమేత సదాశివేశ్వరాలయంలో అమ్మవారు విశేష పూజలందుకున్నారు.




దుర్గాదేవిగా వేదాం దక్షిణ కాళికాదేవి



మహిషాసుర మర్ధినిగా జ్ఞానప్రసూనాంబ అమ్మవారు



సిద్ధదాత్రిదేవిగా ఏడుగంగమ్మల అమ్మవారు



ప్రత్యేకాలంకారంలో ముత్యాలమ్మ



శ్రీకాళహస్తిలో దుర్గాదేవిగా కనకదుర్గమ్మ



ప్రత్యేక అలంకారంలో పానగల్ గంగమ్మ



ఇంద్రాణిగా బజారువీధి కన్యకాపరమేశ్వరి



దుర్గాదేవిగా నల్లగంగమ్మ



దుర్గాదేవిగా బీపీ అగ్రహారం చిన్నగంగమ్మ



దుర్గాదేవిగా బీపీ అగ్రహారం పెద్దగంగమ్మ



దుర్గాదేవిగా పొన్నాలమ్మ



భ్రమరాంబిక అలంకారంలో బహదూరుపేట కరుమారియమ్మ



దుర్గాదేవిగా భాస్కరపేట చాముండేశ్వరి అమ్మవారు



సత్యవేడులో.. దుర్గాదేవిగా సర్వమంగళాదేవి అలంకరణ



సరస్వతిగా అవనాక్షమ్మ



మహిషాశురమర్ధినిగా ద్రౌపదీదేవి



దుర్గాదేవి అలంకరణలో గుడిమల్లంలోని ఆనందవల్లి



దుర్గాదేవిగా చిందేపల్లిలోని పార్వతీదేవి

కార్యకర్తలకు డిజిటల్ కవచం



జగనన్న డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న నూకతోటి రాజేష్, బీరేంద్ర వర్మ

– నూకతోటి రాజేష్

వరదయ్యపాళెం: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రూపొందించిన డిజిటల్ బుక్ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలకు రక్షణ కవచంలా నిలుస్తుందని వైఎస్సార్‌సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ అన్నారు. మంగళవారం వరదయ్యపాళెం బస్టాండ్ సమీపంలో బీఎన్‌కండ్రిగ, కేవీబీపురం, సత్యవేడు, వరదయ్యపాళెం పార్టీ శ్రేణుల సమక్షంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యూఆర్ కోడ్ ప్రతులను పార్టీ శ్రేణులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో చాలా మంది నాయకులు అన్యాయానికి గురయ్యారని తెలిపారు. కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే వారి వివరాలు నమోదు చేసేందుకు ప్రతి కార్యకర్త డిజిటల్ బుక్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. డిజిటల్ బుక్‌లో నమోదు చేసే వివరాలన్నీ నేరుగా వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయానికి చేరుతాయన్నారు. అక్రమంగా కూటమి నేతలు పోలీసులతో తప్పుడు కేసులు నమోదు చేసినా, ఎదిరించినా పార్టీ అండగా ఉంటుందన్నారు. రెడ్‌బుక్‌కు దీటుగా డిజిటల్ బుక్ పనిచేస్తుందని, దీన్ని ప్రతి అధికారి గుర్తెరగాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి బీరేంద్ర వర్మ మాట్లాడుతూ అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు మంచి పాలన అందిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ పలు మండలాల అధ్యక్షులు నాయుడు దయాకర్ రెడ్డి, మణి నాయుడు, గవర్ల కృష్ణయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల మహిళా అధ్యక్షురాలు బొర్రా మాధవి రెడ్డి, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వేలూరు రాకేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి మణి నాయుడు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు పెద్దిరెడ్డి మల్లికార్జున రెడ్డి, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు శివా యాదవ్, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కవిత, సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి శోభన్ యాదవ్, నాయకులు భానుప్రకాష్ రెడ్డి, లాల్‌బాబు యాదవ్, చిలమత్తూరు భాస్కర్ రెడ్డి, బందిల సురేష్, అజయ్ కుమార్, ఎంటెక్ బాబు, బెల్లు రమేష్, కుమారస్వామి, అబ్దుల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో ఆయుధ పూజలు



జెన్ లినెన్ పరిశ్రమలో ఆయుధ పూజ

శ్రీసిటీ (వరదయ్యపాళెం): శ్రీసిటీలోని పలు పరిశ్రమలు మంగళవారం ఆయుధ పూజ వేడుకలను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నాయి. కంపెనీల ఉత్పత్తికి వినియోగించే పనిముట్లు, యంత్రాలు, వాహనాలను అలంకరించి పూజలు చేశారు. పరిశ్రమలను పూలు, ముగ్గులతో కొత్త కాంతులీనేలా తీర్చిదిద్దారు. కార్మికులు భద్రత, శ్రేయస్సును కాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో ఆయుధపూజను నిర్వహించారు. ఆధ్యాత్మికత, సంస్కృతీ సంప్రదాయాలు, ఐక్యతను ప్రతిబింబించేలా శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈ వేడుకలు చోటుచేసుకున్నాయి. కాగా మరికొన్ని పరిశ్రమలు బుధవారం ఆయుధపూజ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి.



హంటర్ డగ్లస్ పరిశ్రమలో ఆయుధ పూజ

విభజనకు చంద్రబాబే కారణం

తిరుపతి కల్చరల్ : రాష్ట్ర విభజనకు చంద్రబాబే కారణమని, దళితుల మధ్య చిచ్చు పెట్టినందుకే సమైక్యాంధ్రను రెండు ముక్కలు చేశారని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆరోపించారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ కేంద్రం, రాష్ట్రంలో దగాకోరు పాలన సాగిస్తున్నారని విమర్శించారు. వర్గీకరణ, క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుప్పం నుంచి చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మంగళవారం తిరుపతికి చేరుకుంది. ఈ సందర్భంగా బాలాజీ కాలనీలోని పూలే విగ్రహం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తన రాజకీయ స్వార్థం కోసం మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టారన్నారు. దళిత విభజనతో మోదీ, చంద్రబాబు చిక్కుల్లో పడతారని హెచ్చరించారు. నేతలు అశోక్‌బాబు, వి.శ్రీనివాస రావు, సుదర్శన్, మల్లారపు మధు, ప్రభాకర్, కృష్ణయ్య, మురళి, గోపి, శోభ, రవి, వెంకటేష్, క్రాంతి పాల్గొన్నారు.

వాసు మృతి బాధాకరం

వరదయ్యపాళెం: చిన్న పాండూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు దేవళ్ల మహేంద్ర తండ్రి దేవళ్ల వాసు మృతి బాధాకరమని ఆ పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ తెలిపారు. ఆయన మరణవార్త తెలుసుకున్న రాజేష్ మంగళవారం చిన్న పాండూరులోని వడ్డిపాళెంలో ఉన్న వాసు స్వగృహం వద్దకు చేరుకుని వాసు మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లలర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, అకాల మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు నాయుడు దయాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చిన్నా, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు దుడ్డు వేణు, సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి శోభన్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మాధవయ్య, గోపి ఉన్నారు.



నివాళులర్పిస్తున్న నూకతోటి రాజేష్

వేదోక్తంగా ఆయుధపూజ



స్వామి అమ్మవార్ల ఆభరణాలు, ఆయుధాలు



ఆయుధపూజ నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం ఆయుధపూజ వేదోక్తంగా నిర్వహించారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల కల్యాణోత్సం నిర్వహించే వేదిక సమీపంలో ఈ పూజలు జరిపారు. స్వామి అమ్మవార్ల ఆభరణాలు, ఆయుధాలు, పరివార దేవతల వద్ద ఉన్న ఆభరణాలను ఉంచి పూజలు చేశారు. ఆలయ అర్చకులు నైవేద్యం, దీపారాధన, మంత్రపుష్పం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ బాపిరెడ్డి దంపతులు, ఆలయాధికారులు, వేదపండితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు



అన్నదానం చేస్తున్న దాతలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని గాజులపెళ్లూరు గ్రామదేవత పోలేరమ్మకు మంగళవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. పోలేరమ్మ విగ్రహానికి పాలాభిషేకం చేసి, విశేషాలంకరణ చేసి, భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు భారీసంఖ్యలో ఎదురు పొంగళ్లు పెట్టి, భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. గ్రామస్తులు గణేష్‌శెట్టి, చంద్రశేఖర్‌శెట్టి, కుమార్‌శెట్టి, మోహన్‌లు మధ్యాహ్నం అన్నదానం చేశారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రేణిగుంట: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని రేణిగుంట, ఏర్పేడు మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సీడీపీఓ కృష్ణవేణి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏర్పేడు మండలంలోని రాజులపాళెం ఎస్సీ కేటగిరి అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు, మునగలపాలెం ఎస్సీ సహాయకురాలు పోస్టు, పోతుమానుగుంట ఎస్సీ, ఎస్టీ సహాయకురాల పోస్టు, రేణిగుంట బుగ్గవీధి బీసీ ఏ కేటగిరి సహాయకురాలు, తూకివాకం పీహెచ్‌సీ-వీహెచ్ సహాయకురాలు పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

శ్రీకాళహస్తి ఐసీడీఎస్ పరిధిలో..

తొట్టంబేడు: శ్రీకాళహస్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ శాంతి దుర్గ తెలిపారు. శ్రీకాళహస్తి కేఎస్ తిప్ప బీసీ-ఈ కేటగిరి అంగన్‌వాడీ సహకురాలు, ప్రాజెక్టు వీధిలో బీసీ-ఈ కేటగిరి అంగన్‌వాడీ సహాయకురాలు, తొట్టంబేడు మండలంలోని కొత్తకండ్రిగలో బీసీ-డి అంగన్‌వాడీ సహయకురాలు, ఎస్‌ఎన్ కండ్రిగలో ఓసీ అంగన్‌వాడీ సహాయకురాలి పోస్టులకు అసక్తి గల వివాహిత మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

కడిగిన ముత్యంలా ఎంపీ మిథున్ రెడ్డి విడుదల



సిద్ధలయ్య గుడిలో పూజలు చేస్తున్న నూకతోటి రాజేష్

వరదయ్యపాళెం: కూటమి ప్రభుత్వం ఎంపీ మిథున్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిందని, అయితే న్యాయస్థానంలో న్యాయం గెలిచి కడిగిన ముత్యంలా ఎంపీ మిథున్ రెడ్డి విడుదలయ్యారని వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ తెలిపారు. వరదయ్యపాళెంలోని సిద్ధలయ్య గుడిలో మిథున్ రెడ్డి పేరిట ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బీరేంద్ర వర్మ, పార్టీ మండల అధ్యక్షుడు నాయుడు దయాకర్ రెడ్డి, మణి నాయుడు, గవర్ల కృష్ణయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు బొర్రా మాధవి, నాయకులు నిరంజన్ రెడ్డి, లాల్‌బాబు యాదవ్, చిలమత్తూరు భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి మల్లికార్జునరెడ్డి, బందిల సురేష్, భానుప్రకాష్ రెడ్డి, శోభన్ యాదవ్, బాలకృష్ణ, కవిత, ఎంటెక్ బాబు పాల్గొన్నారు.

సంతృప్తికరంగా అన్నప్రసాదాల పంపిణీ

తిరుమల : శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సంతృప్తికరంగా అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తున్నట్లు టీటీడీ అన్నప్రసాద విభాగం డిప్యూటీ ఈఓ రాజేంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం తిరుమలలోని రామ్ భగీచా-2లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌లో అన్న ప్రసాద విభాగం ప్రత్యేక అధికారి జీఎల్‌ఎన్ శాస్త్రితో కలిసి ఆయన మాట్లాడారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ అన్నప్రసాదం, అల్పాహారం, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు దాతలు 23 రకాల కూరగాయలను విరాళంగా అందించారని వివరించారు. బ్రహ్మోత్సవాల్లో 29వ తేదీ వరకు 23,48,337 మంది భక్తులకు అన్న ప్రసాదాలు, 11,32,160 మందికి పానీయాలు అందించినట్లు తెలిపారు. సమావేశంలో టీటీడీ సీపీఆర్‌ఓ డాక్టర్ టి.రవి పాల్గొన్నారు.